www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | మంగళవారం | 26 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :04 వేల : 5.00




# ఆదానీ రూ .100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నం



## ఆ డబ్బులు తీసుకోరాదని నిర్ణయించాం - సీఎం రేవంత్

హైదరాబాద్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల కింద ఆదానీ ఫౌండేషన్ ప్రకటించిన వంద కోట్ల రూపాయల విరాళాన్ని స్వీకరించకూడదని నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు. అదానీ గ్రూపునకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, వివాదాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే మందుల సామేల్ , ఇతర నేతలతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు.అదానీ గ్రూపునకు సంబంధించి దేశ విదేశాల్లో దుమారం చెలరేగడం, ఆరోపణలు, ప్రత్యారోపణలు, చర్చోపచర్చలకు దారితీసిన తరుణంలో అలాంటి వివాదాల్లో తెలంగాణను చేర్చడం ఇష్టంలేక మంత్రులందరం కలిసి అదానీ ఫౌండేషన్ విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు... యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కి ప్రకటించిన నిధులను బదిలీ చేయరాదని అదానీ ఫౌండేషన్ చైర్ పర్సన్‌కు పరిశ్రమల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి గారు ఈనెల 24 వ తేదీన లేఖ రాశారు.అదాని ఫౌండేషన్‌కు ఇప్పటికే లేఖ రాసిన విషయాన్ని సీఎం ప్రస్తావిస్తూ, స్కిల్స్ యూనివర్సిటీ సీఎస్ఆర్ నిధుల కింద అనేక సంస్థలు విరాళం ప్రకటించినప్పటికీ ఇప్పటికి ఒక్క రూపాయి కూడా తెలంగాణ ఖాతాకు బదిలీ కాలేదన్నారు.స్కిల్స్ యూనివర్సిటీకి అవసరమైన కార్పస్ ఫండ్ కోసం ఆయా సంస్థలు ఇచ్చే నిధులపై 80%+% కింద ఆదాయపన్ను మినహాయింపు నిన్నమొన్ననే వచ్చిందని చెప్పారు. ఆ కారణంగా ఇప్పటివరకు ఏ సంస్థ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని అన్నారు. తాజా వివాదాల నేపథ్యంలో అదానీ ఫౌండేషన్ ప్రకటించిన నిధులను బదిలీ చేయొద్దని లేఖ రాయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ యువత ప్రపంచంతో పోటీ పడాలన్న సదుద్దేశంతో ఒక గొప్ప ఆలోచనతో ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీపై వివాదాలు రాకూడదనే అదానీ గ్రూపు విరాళం వద్దనుకుంటున్నట్లు చెప్పారు. అయితే, ఈ నిధుల విషయంలో కూడా రాజకీయ కోణంలో ఆరోపణలు చేయడం నిరుద్యోగ యువకులకు నష్టపరిచే విధంగా కొందరు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనించాలని కోరారు.చట్ట బద్ధంగా, రాజ్యాంగ బద్ధంగా ఏదైనా కార్యక్రమంపై టెండర్లు పిలిచినా, పెట్టుబడులు పెట్టినా కచ్చితమైన నియమ నిబంధనలతో అన్ని సంస్థలు పాల్గొనేలా అవకాశం కల్పిస్తామని, నిబంధనల ప్రకారం ఏ సంస్థకు దక్కితే వారికి కాంట్రాక్టులను కేటాయించడమన్న విధానం అనుసరిస్తున్నామని స్పష్టం చేశారు.ఎవరికీ ఆయాచిత లబ్ధి చేకూర్చే నిర్ణయాలను ప్రజా ప్రభుత్వం తీసుకోబోదని పునరుద్ఘాటించారు. అదానీ అయినా, అంబానీ అయినా, టాటా బిర్లాలైనా మరే ఇతర సంస్థ అయినా పెట్టుబడులు పెట్టడానికి అవకాశం ఉంటుందనే కాంగ్రెస్ విధానం రాహుల్ గాంధీ గారు ఇదివరకే తేల్చిచెప్పినట్లు సీఎం గుర్తుచేశారు.ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణకు సంబంధించి కేంద్రం వద్ద ఉన్న పెండింగ్ అంశాలపై మంగళవారం రాష్ట్ర ఎంపీలతో ఢిల్లీలో చర్చిస్తామని తెలిపారు. ఎయిర్ పోర్టు, మెట్రో విస్తరణ, సాగునీటి కేటాయింపుల వంటి ప్రధానమైన అనేక పెండింగ్ అంశాలలో కేంద్రంపై ఒత్తిడి తెస్తామని, అనుకూలతను బట్టి పెండింగ్ ప్రాజెక్టుల విషయంలో కేంద్ర మంత్రులను కలుస్తామని సీఎం పేర్కొన్నారు.

## మేం ఢిల్లీ నేతలకు గులాం గిరీ చేయడం లేదన్న కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు 28 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ అక్కడి నుంచి 28 రూపాయలు కూడా తీసుకురాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి పెళ్లికి పోతున్నారో... పేరంటానికి పోతున్నారో... చావుకు పోతున్నారో కానీ... తెలంగాణకు ఏమీ తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణకు నిధులు తీసుకురాకపోతే ప్రశ్నించడం తమ బాధ్యత అన్నారు.తాను ఢిల్లీలో దాక్కున్నానని కాంగ్రెస్ నేతలు చేసిన విమర్శలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈడీ దాడుల నుంచి తప్పించుకోవడానికి ఫైవ్ స్టార్ హోటల్ లో చీకట్లో కాళ్లు పట్టుకున్నది ఎవరో అందరికీ తెలుసునని ఎద్దేవా చేశారు. మీ బడే బాయ్... చోటే మియాల వ్యవహారం అందరికీ తెలుసునన్నారు.పోరాటం బీఆర్ఎస్ రక్తంలోనే ఉందని, తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ అన్నారు. వారిలా తాము ఢిల్లీ నేతలకు గులాం గిరీ చేయమన్నారు. తెలంగాణ కోసం పదవులు వదులుకున్న చరిత్ర తమది అయితే, పదవుల కోసం పెదవులు మూసుకున్న చరిత్ర రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసి ఓటుకు నోటులో దొరికిన చరిత్ర అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## లగచర్ల ఘటనలో పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

- లగచర్ల ఘటనలో మూడు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసిన పోలీసులు
- వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాల్ చేసిన నరేందర్ రెడ్డి
- విచారణ ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు



హైదరాబాద్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : లగచర్ల ఘటనలో అరెస్టై జైల్లో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ ముగిసింది. హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. లగచర్ల దాడి ఘటనలో పోలీసులు వేర్వేరు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు.ఒకే సంఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయవద్దన్న సుప్రీంకోర్టు తీర్పులను పట్నం నరేందర్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరోవైపు, ఈ కేసులకు సంబంధించిన వివరాలను ఏఏజీ కోర్టుకు వివరించారు.

# హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందుంచుతా



హుస్నాబాద్,నవంబర్ 246 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రైసింగ్ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు -2024 సాంస్కృతిక కార్యక్రమాల హుస్నాబాద్ లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద 80 మంది కళాకారులతో అట్టహాసంగా జరిగింది.. కళాకారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ నాటికల రూపంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో అమలు చేస్తున్న పథకాలు సంక్షేమము, అభివృద్ధి చేపట్టిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. హుస్నాబాద్ లో జరిగిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సభకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సభకు హుస్నాబాద్ నియోజకవర్గం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో కళాబృందాలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. వంతడ్పుల నాగరాజు బృందం హుస్నాబాద్ లో చేసిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాలు గత 11 నెలలుగా రాష్ట్రంలో నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాల భర్తీ, గద్దర్ కు జ్ఞాపకంగా గద్దర్ అవార్డ్స్, రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు జరుగుతుంది. సన్నధాన్యానికి 500 బోనస్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, 10 లక్షల ఆరోగ్యశ్రీ, యువ వికాసం తదితర పథకాలను పాటల రూపంలో వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడాది క్రితం రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వన ప్రజా ప్రభుత్వం ఏర్పడిందనీ హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా మంత్రి గా అయ్యానని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు. ఏడాది కాలంగా ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెప్పడానికి ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పేరుతో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుందనీ తెలిపారు.మొదటి సంవత్సరంలోనే ఇంత అభివృద్ధి జరిగిందనీ వచ్చే 4 సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో ముందించుతానని తెలిపారు. తనని గెలిపించిన ఏడాదిలోనే ఇంత అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ ప్రజలు ఒకసారి సమీక్ష చేసుకోవాలని సూచించారు. మీ ఎమ్మెల్యే గా మంత్రిగా ప్రజల పక్షాన అండగా ఉంటున్నానని హుస్నాబాద్ గౌరవాన్ని మరింత పెంచుతానని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని ఇంటికి వచ్చి గతంలో ఇచ్చిన గ్యారంటీ కార్డ్స్ హామీలు అన్ని అమలు చేస్తమని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు పడుతున్నాయని తెలిపారు.రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తైందనీ 2 లక్షల పైన ఉన్న వారి రుణమాఫీ కూడా అవుతుందన్నారు ..10 ఏళ్లలో గురుకుల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని తమ ప్రభుత్వంలో 40 శాతం డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచామన్నారు.కుర్చీ వేసుకుని గౌరవెల్లి ప్రాజెక్టు కడతమన్నారనీ కానీ పట్టించుకున్న పాపాన పోలేదని ,ఇప్పుడు కాలువల నిర్మాణం కోసం 430 కోట్లు కేటాయించి భూసేకరణ జరుగుతుందని తెలిపారు.హుస్నాబాద్ లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.త్వరలోనే హుస్నాబాద్ పట్టణంలో 150 పడకల ఆసుపత్రి కి శంఖు స్థాపన జరుగుతుందన్నారు.హుస్నాబాద్ నుండి కరీంనగర్ హుస్నాబాద్ జనగాం వెళ్ళే రోడ్ల విస్తరణ జరుగుతుందని ,ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి శెట్విన్ కేంద్రాన్ని తెచ్చామని గుర్తు చేశారు.టామ్ కాం కంపెనీ ద్వారా విదేశాలకు వెళ్ళే



వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తమన్నారు.ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 500 కి గ్యాస్,10 లక్షల ఆరోగ్య శ్రీ, అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతుందనీ అందరూ సమాచారం ఇవ్వాలని కోరారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ తెలంగాణ పోరాట స్ఫూర్తి ,త్యాగాలు ,మన భాష, మన సంస్కృతి తెలంగాణ పండగలు చాటి చెప్పే విధంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.తెలంగాణ లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి నీ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 3 లక్షల 25 వేల కుటుంబాలకు 3 లక్షల 15 వేల కుటుంబాలు సర్వే పూర్తైందన్నారు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మనో చౌదరి, సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు,ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## కుల గణన డెడికేటెడ్ కమీషన్ చైర్మన్‌కు నివేదిక అందచేసిన కల్వకుంట్ల కవిత



హైదరాబాద్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ డెడికేటెడ్ కమీషన్‌కు నివేదిక జమన్నారు.బీసీ వర్గాలకు జరగాల్సిన న్యాయం జరగలేదు అని అన్నారు.రాజ్యాంగం ప్రకారం బీసీలకు హక్కులు కల్పించలేదు అని అన్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాక బీసీలకు న్యాయం జరిగింది అని అన్నారు.బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా లాభం ప్రాంతీయ పార్టీలతోనే జరిగింది అని అన్నారు. బీజేపీ కులగణనకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో చెప్పిందన్నారు.బీజేపీ డీఎన్ఏలో బీసీ, ఎస్సీ, ఎస్టీలపై వ్యతిరేకత ఉందన్నారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు.బీసీలకు హామీ ఇచ్చిన విధంగా కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలి అని ఆమె అన్నారు.11 నెలల పాటు బీసీ డెడికేటెడ్ కమీషన్ ఏర్పాటు చేయలేదు అని ఆమె ఫిర్యాదు చేశారు.డెడికేటెడ్ కమీషన్‌కు కుర్చీ లేదు, ఏర్పాట్లు ప్రభుత్వం చేయలేదు అని మండిపడ్డారు.నెల రోజుల్లో డెడికేటెడ్ కమీషన్ రిపోర్ట్ ఎట్లా ఇస్తుంది అను ప్రశ్నించారు.కులగణన కోర్టుల్లో నిలబడుతుందా లేదా అనేది ప్రభుత్వం చెప్పాలి అని ప్రశ్నించారు.బీసీల అనుమానాలను కాంగ్రెస్ ప్రభుత్వం నివృత్తి చేయాలన్నారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. 3 రోజులు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు..!

హైదరాబాద్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : తెలుగు రాష్ట్రాలకు మరోసారి రెయిన్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. తూర్పు హిందూ సముద్రం దానిని ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలో రేపు వాయుగుండగం బలపడే అవకాశం ఉంది. రానున్న 48 గంటల్లో తుపానుగా మారనున్నట్లు ఐఎండీ తెలిపింది. ఈ తుపానుకి సైక్లోన్ ఫెంగాల్ గా నామకరణం చేసింది ఐఎండీ. ఆ తర్వాత వాయవ్య దిశగా కదులుతూ రెండు రోజుల్లో తమిళనాడు శ్రీలంక తీరాలవైపు వెళ్లే అవకాశం ఉందని తెలిపింది.వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఈ నెల 27, 28, 29 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మిగిలిన చోట్ల అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంది. పంట ఇక, తెలంగాణలోనూ మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక అప్ డేట్ ఇచ్చింది. తెలంగాణలో ఈ నెల 29వ తేదీ నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందంది. మరోవైపు తెలంగాణలో చలితీవ్రత ఎక్కువగా ఉంది. హైదరాబాద్ లో రెండు మూడు రోజులుగా చలితీవ్రత పెరిగింది. దీంతో విద్యుత్ డిమాండ్ ఒక్కసారిగా పడిపోయింది.

## ఈ పార్లమెంట్ సమావేశాలు ఎంతో కీలకం: ప్రధాని మోదీ



ఢిల్లీ,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు..పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం" అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలు చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైనవారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరు" అని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వనివారి తీరును ఆక్షేపించారు..

## జీహెచ్ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు సుప్రీంకోర్టు షాక్!

- జీహెచ్ఎంసీలో హౌసింగ్ సొసైటీలకు భూ కేటాయింపులు రద్దు చేసిన న్యాయస్థానం
- హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వాలు భూ కేటాయింపులపై రావు బీ చెలికాని పిటిషన్
- తాజాగా విచారణ జరిపి తుది తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు



హైదరాబాద్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టు సొసైటీలకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వాలు భూములు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే, తాజాగా ఆ భూ కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ మేరకు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం తీర్పునిచ్చింది.కాగా, జీహెచ్ఎంసీ పరిధిలో హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వాలు భూ కేటాయింపులు చేయడాన్ని సవాల్ చేస్తూ రావు బీ చెలికాని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు భూ కేటాయింపులను రద్దు చేస్తూ తుది తీర్పును వెల్లడించింది.ఇక ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలో సభ్యులకు రేవంత్ రెడ్డి సర్కార్ ఇళ్ల స్థలాలు కేటాయించిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 8న హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఇళ్ల స్థలాల కేటాయింపు పత్రాలను సీఎం అందజేశారు. అయితే తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు తీర్పుతో హౌసింగ్ సొసైటీలు పొందిన ఈ భూముల విషయమై సందిగ్ధత నెలకొంది.

# హత్నూర లో చెకుముకి పోటీ



హత్నూర,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులలో మూఢనమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. సైన్స్ సంబరాలో భాగంగా టాలెంట్ టిప్స్, చెకుముకి హత్నూర మండల వనరుల కేంద్రంలో మండల స్థాయి పోటీ నిర్వహించడం జరిగింది. ఈ టెస్టులో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 85 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని ఇంచార్జ్ ఎండి గౌస్ ఉద్దీన్ తెలిపారు. టెస్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఈనెల 28న సంగారెడ్డి నందు టెస్ట్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తెలుగు మీడియం విభాగంలో కొన్నాల జడ్.పి.హెచ్.ఎస్, ఇంగ్లీష్ మీడియం విభాగంలో సిరిపురం జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి జిల్లాస్థాయి పోటీకి అర్హత సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. మండల స్థాయి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల నిర్వహణకు కాసాల ఏవిఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు నరేందర్ తమ వంతు సహాయంగా బహుమానాలను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో సిరిపురం మాజీ సర్పంచ్ నరేందర్, పంచాయతీ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి జనవిజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

---

## ముదిరాజ్ నూతన భవన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సంగారెడ్డి,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : ఇస్మాల్ ఖాన్ పేట గ్రామంలోని ముదిరాజ్ సంఘం కందిగోని పాండి నెంబర్ 1 వారు నిర్మించినటువంటి నూతన భవన నిర్మాణ మరియు పూజా కార్యక్రమ మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరియు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించి, పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పిట్టల రమేష్, మండల కన్వీనర్ గౌడిచెర్ల యాదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వడిగెపల్లి నాగరాజు, కార్యదర్శి ప్రభు, కోశాధికారి నీరుడి వెంకటేశం, సంఘ పెద్దలు గోనెరఘు, సత్తయ్య, వడిగేపల్లి యాదయ్య, నాగరాజు, బక్క యాదగిరి, వడ్ల పుష్పమ్మ, జనార్ధన్, సత్యనారాయణ, శ్రీనివాస్, ఆరూర్ అంజన్న మొదలగు వారు పాల్గొన్నారు.

---

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చెయ్యండి

**- తెలంగాణ రాష్ట్ర సిఐటి అధ్యక్షులు కామ్రేడ్ చుక్కా రాములు**






సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి లో జరగబోయే సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు కార్మికులపై ప్రభావము అనే సెమినార్ కు ముఖ్యఅతిథిగా హాజరై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆనందిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని అందుకు పోరాటమే మార్గమని తెలియజేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి నాలుగు లేబర్ కోడ్ లను ఉప సంహరించుకోవాలని, కనీస వేతనం 26,000 వెంటనే ఇవ్వాలనీ, నిత్యవసర ధరలు తగ్గించాలని, కార్మిక వ్యతిరేక విధానాలను ఫసమ్మరించుకొని పోరాడి తెచ్చుకున్నటువంటి చట్టాలను కాపాడాలని కోరడమైనది..అందుకోసమే తెలంగాణ రాష్ట్ర సిపిఎం మహాసభలను సంగారెడ్డిలో జనవరి 25 నుంచి 28 వరకు జరుగుతున్నాయి కాబట్టి కార్మికులందరూ జయప్రదం చేయడమే కాకుండా ఆర్థికంగా ఆదుకోవాలని పిలుపునివ్వడంతో ఎన్నిక వర్గం పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి మల్లేశం గారు ఉపాధ్యక్షులు బాగా రెడ్డి గారు సిబిఐ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్న రావు గారు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్ మరియు పర్మనెంట్ కాంట్రాక్టు ఆఫీస్ వేర్లరు మొత్తం కార్మిక వర్గం పాల్గొనడం జరిగింది.

---

## కొండాపూర్ మండలానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ రాక



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండలానికి మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వస్తున్నారని కొండాపూర్ మండలంలో సి ఆర్ ఆర్ నిధులు రూ. 10కోట్ల తో కొండాపూర్ నుండి గారకుర్తి మీదుగా సదశివాపేట వరకు మార్కెట్ రోడ్డు శంకుస్థాపన మహోత్సవనీకి ముఖ్య అతిథులు నేడు ఉదయం 10గంటలకు గారకుర్తి దగ్గర శంకుస్థాపన కార్యక్రమనీకి దామోదర్ రాజనర్సింహతో పాటు టిజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు తూర్పు జయప్రకాష్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి కూడా వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కొండాపూర్ మండల అధ్యక్షుడు, మరియు ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

---

## వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచి వెంటనే అమలు చేయాలి

**- వికలాంగుల సమస్యలు పరిష్కారం చేస్తా.. జిల్లా కలెక్టర్ హామీ**




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయకుంటే ఉద్యమం ఉదృతం చేస్తామని యంపీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 6000లకు పెంచుతామని, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 4000 లకు పెంచుతామని హామీ నిచ్చినరని, అధికారంలోకి వచ్చి 11నెలలు దాటినా ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పెన్షన్ పెంచేందుకు డబ్బులు లేవని చెప్తూనే మరో వైపు కమిషన్ల్ వచ్చే ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎలా కేటాయిస్తున్నారని అన్నారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్ధిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు.వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగిస్తూ గత ప్రభుత్వం జీవో 34 ఇచ్చిందని, దాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాలో వికలాంగుల శాఖలో ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు. ఖాళీగాఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రయివేట్ పరిశ్రమలలో నిరుద్యోగ వికలాంగులకు ఉపాధి అవకాశలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యం బస్వారాజు,, జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి మల్లేశం, కోశాధికారి బుక్క ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు, లలిత, రాంచందర్, సహాయ కార్యదర్శులు అశ్వక్, రాజ్ కుమార్, శోభమ్మా, జిల్లా కమిటీ సభ్యులు సంగమేష్, నర్సిములు, బిస్మిల్లా, సత్యనారాయణ, మచ్చేందర్, కృపవరం, కృష్ణ లతో పాటు వివిధ మండలాల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

---

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడులను రద్దు చేయాలి

**- నవంబర్ 26న జరిగే నిరసనను జయప్రదం చేయండి**



కొండాపూర్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండలంలోని మారేపల్లి గ్రామంలో సోమవారం కరపత్రాలను విడుదల చేసి రైతు, కూలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏం. నర్సింలు మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి నాలుగు లేబర్ కోడులను వెంటనే ఉపసంహరించుకోవాలని, వ్ రైతులు పండించిన పంటకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర ప్రకటించాలని, రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని అన్నారు. రైతు పండించినటువంటి పంటకు మద్దతు ధర ప్రకటించాలని, ఉపాధి కూలీలకు 200 పని దినాలు పెంచాలని,రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, పని జరిగినచోట ప్రమాదవశతో మరణిస్తే ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికుడికి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంల జరిగే నిరసనను రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య, సిఐటియు మండల కార్యదర్శి బాబురావు,రైతులు శివకుమార్,శేఖర్, సత్యానందం,రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## మత్స్యకారుల అభివృద్ధి కోసం చేప పిల్లల పంపిణీ



రామచంద్రాపురం,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేశ్ అన్నారు. మత్స్య శాఖ అభివృద్ధి కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన చేపల పంపిణి మరియు చేపల విడుదల కార్యక్రమాన్ని సోమవారం కార్పొరేటర్ పుష్ప నగేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, స్థానిక మత్స్యకారులు, ఫిషరీ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి సుమారు 38 వేల చేప పిల్లలను ఓల్డ్ రామచంద్రాపురంలోని రాయసముద్రం చెరువు లో విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల వారికి చేయూతనిచ్చేందుకు వివిధ పథకాలు, కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. వారితో టౌన్ అధ్యక్షులు ఈశ్వర్ కపూర్, మవీన్ గౌడ్, మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్, చిగురు శ్రీను, గాంధీ శ్రీను, నవీన్ గౌడ్, పీటర్, శామ్యూల్ వినయ్, కావలి నగేష్, కావలి శ్రీరాములు, ఎల్వర్తి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

---

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి




నారాయణఖేడ్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావుపేట్ గ్రామానికి చెందిన సాబా బేగం గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 23,500 రూపాయలు మరియు సిర్గాపూర్ మండలం బొక్కస్ గామ గ్రామని చెందిన లక్ష్మణ్ గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 25,500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల తాజా మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, తాజా మాజీ ఎంపీటీసీ భూపాల్, అజా మాజీ సర్పంచ్ విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, శ్రీధర్ పటేల్, నాయకులు సత్యం, గణపతి, దస్తగిరి తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగం 75 సంవత్సరాల సందర్భంగా వజ్రోత్సవాలు

సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : స్థానిక సంగారెడ్డిలో రేపు ఉదయం 10 గంటలకు అంబేద్కర్ స్టడీ సర్కిల్ భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వజ్రోత్సవాలను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగనుందని, పంబల్ల దుర్గా ప్రసాద్జి జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా ఎస్పీ రూపేష్ విచేస్తున్నారు. కావున ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యావంతులు, యువజన సంఘాల నాయకులు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజ్యాంగ లక్ష్యాలను, ఫలితాలను, ప్రభుత్వాల అమలు చర్యలపై చర్చించి ప్రజలకు రాజ్యాంగ పలాలు అందే విధంగా ఈ రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం.

---

# ఎల్ఓసి ని అందజేసిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు




జహీరాబాద్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న న్యాల్కల్ మండలం మిర్జపుర్ గ్రామానికి చెందిన కుమ్ దూదేకుల అలియా అంజుమ్ గారికి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద గౌరవ జహీరాబాద్ శాసన సభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావ్రూ . 2,00,000/-(రెండు లక్షల రూపాయల ఎల్ఓసి నీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఇమ్రాన్ ,వినోద్ , మరియు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

---

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే



సిర్గాపూర్,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : సిర్గాపూర్ మండలం గోసాయిపల్లి గ్రామానికి చెందిన సుమలత గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 12,000 రూపాయల చెక్కును గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ గౌడ్, స్కూల్ చైర్మన్ గంగారం, నల్లావాగు మాజీ ఉపసర్పంచ్ నాగభూషణం, నర్సింలు, మల్గొండ తదితరులు ఉన్నారు.

---

# కలెక్టరేట్ లో కార్తీక వనభోజనాలు


**- ముఖ్య అతిథులుగా హాజరైన కలెక్టర్ ,అదనపు కలెక్టర్**



సంగారెడ్డి,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి కలెక్టర్ లోని ఫ్రీడమ్ పార్కులో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కార్తీక వనభోజనం కార్యక్రమం నిర్వహించారు. డిఆర్డిఏ పిడి జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన వనభోజనాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రైనీ కలెక్టర్ మనోజ్ లు ముఖ్య అతిథులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఉద్యోగులతో కలిసి కార్తీక వనభోజనాలలో కలెక్టర్, అదనపు కలెక్టర్ పాల్గొని భోజనం చేశారు. ఉద్యోగులలో స్నేహభావం పెంపొందడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# అభివృద్ధి పనులకు హాజరుకావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



సంగారెడ్డి,నవంబర్ 26 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులకు హాజరుకావాలని కోరుతూ మంత్రులు దామోదర రాజనర్సింహ, (సీతక్క) అనసూయ లెటర్ పాడ్ ను పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సి ఆర్ ఆర్ కింద 2750 కోట్ల నిధులతో బడ్జెట్ అంచనాలు తయారు చేసినట్లు అధికారులు చెప్పారు. నియోజకవర్గంలో సిసి రోడ్లు, గ్రామపంచాయతీ భవనాలు , అంగన్వాడి భవనాల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. మార్చి 2025 నాటికీ పనులు పూర్తి అవుతాయాని తెలిపారు. కార్యక్రమంలో జగదీశ్వర్ ఎస్ ఇ పిఆర్ మెదక్, దీపక్ కుమార్ డిపిఆర్ సంగారెడ్డి, అరవింద్ ఏ ఈ ఎస్ పి ఎల్ సంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కసాల బుచ్చిరెడ్డి, ఏఇ కొండాపూర్, శ్రీనాథ్ రెడ్డి, ఏఈఈ కంది, ఆఫ్రోజ్ ఏఈ ఈ సంగారెడ్డి తదుతరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ మొదటి అంతస్తులోని సిపిఓ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

- సిపివో కార్యాలయాన్ని సందర్శిస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు
- షార్ట్ సర్క్యూట్ పై విచారణకు ట్రాన్సుకో,అగ్నిమాపక శాఖలను ఆదేశించిన కలెక్టర్
- కలెక్టరేట్ లోని అన్ని శాఖల కార్యాలయాలలో ఫైర్ సేఫ్టీ పరికరాలను తనిఖీ చేయాలని ఆదేశం



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో ఉన్న సిపిఓ కార్యాలయంలో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఘటనకు సంబందించిన వివరాలు సంబంధిత శాఖ ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం, షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు వివరించారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ట్రాన్సుకో,అగ్నిమాపక శాఖ లను ఆదేశించారు. ఘటనకు సంబంధించి అందుబాటులో ఉన్న అన్ని ఆధారాలను సేకరించి, షార్ట్ సర్క్యూట్ వెనుక ఉన్న కారణాలను ఖచ్చితంగా నిర్ధారించాలని ట్రాన్స్కో, అగ్నిమాపక శాఖ కు సూచించారు. కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పునఃసమీక్షించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల కార్యాలయాల్లో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా అనేది పరిశీలించాలని ఇలాంటి సంఘటనలు కలెక్టరేట్లో పునరావృతం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

---

# వివిధ అంశాలపై ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం




చేర్యాల,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య మాట్లాడుతూ... అపార్ నిర్దేశించిన 100 రోజుల్లోపు పూర్తి చేయాలని,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని,న్యాస్ కు సంబంధించి ప్రత్యేక తరగతులను నిర్వహించాలని,నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఫలితాలు ఆధారంగా ఏ బి సి గ్రూపులుగా విడదీయాలని,ఈ గ్రూపు వారికి ప్రత్యేక బోధన నిర్వహించాలని సూచించారు.మధ్యాహ్న భోజనం గూర్చి మాట్లాడుతూ వంటశాల,వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచాలని ఆహార పదార్థాలను శుభ్రంగా ఉంచాలని వారానికి మూడుసార్లు కోడిగుడ్లు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

---

# రెసిడెన్షియల్ పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని అందించాలి








సదాశివపేట,నవంబర్ 23 ( మెతుకు సీమ న్యూస్) : నిన్న సదాశివపేట పట్టణంలో గల మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ పాఠశాలను రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మాధురి ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. పాఠశాలలో గల భోజనశాల, స్టోర్ రూమ్ లను పరిశీలించి, భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారని, విద్యార్థులకు ప్రతిరోజు అందించె భోజనం రుచికరంగా ఉండాలని, మెన్యూ ప్రకారం అందించాలని,రోజు శుభ్రమైన,తాజా కూరగాయలను మరియు గుడ్లను వడ్డించాలని తెలిపారు. సదాశివపేట్ లో ని గోడౌన్ లో సివిల్ సప్లై లో ఉన్న బియ్యమును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సరస్వతి, మున్సిపల్ కమిషనర్ ఉమా,జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి ఎన్.శంకర్, సివిల్ సప్లై డిఎం కొండలరావు,మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మధుకర్ రావు,సిఆర్పి రాజేశ్వర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com